# NFTE - BSNL

(Regd. No.4906)

Andhra pradesh circle branch - Vijayawada -4






**సర్కులర్ నెం.5/2022**

## అంగబలం (MAN POWER)

## పంపిణీ మేనేజ్‌మెంట్ క్రూరమైన చర్య

డియర్ కామ్రేడ్స్,

**BSNL** బోర్డు అనుమతించిన మ్యాన్‌పవర్ అవసరత గణాంకాలను **BSNL** మేనేజ్‌మెంటు తేది. 23-11-2021న విడుదల చేసిన విషయం అందరికి తెలిసినదే! ఒకసారి వాటిని పరిశీలిస్తే, ప్రభుత్వ సంకుచిత విధానాలు మరియు టాప్ మేనేజ్‌మెంటు యొక్క క్రూరత్వం తేటతెల్లం అవుతుంది. కేడరు ప్రమోషన్ల కొరకు ఆశతో ఎదురు చూస్తున్న ఉద్యోగులు తీవ్ర నిరాశకు గురికాబడ్డారు. **VRS-19 BSNL** ఆమోదించిన రివైవల్ ప్యాకేజిలోని కొన్నిఅంశాలను దాచిపెట్టి, యూనియన్లతో ఎలాంటి చర్చలేకుండా, ఇపుడు మ్యాన్‌పవర్ డిస్ట్రిబ్యూషన్ సమయంలో వెల్లడించటం జరిగింది. అందులో ముఖ్యమైనది తేది.01-02-2020 **VRS-19** అమలుతేది నుండి 31-01-2022 మధ్యలో రిటైర్ అయిన ఉద్యోగుల పోస్టులను రద్దుచేయటం. ఇది ఉద్యోగ వర్గాలకు షాకింగ్‌గా మారింది. ఫీల్డు స్థాయిలో అంగబలం తగ్గిపోయి సర్వీసుల నిర్వహణలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న దానిని పరిగణలోనికి తీసుకోకుండా, పోస్టు వి.ఆర్.యస్. మ్యాన్‌పవర్‌ను తగ్గించటం, మేనేజ్‌మెంటు యొక్క క్రూరమైన చర్యగా భావించవచ్చును.

**VRS** తరువాత **BSNL** సర్వీసులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడి, చాలా సర్వీసులను కోల్పోవటం జరిగింది. మేనేజ్‌మెంట్, క్లష్టరు వ్యవస్థను ప్రవేశపెట్టి బేసిక్ టెలిఫోన్ సర్వీసులు **FTTH** కనక్షన్లు, సెల్‌టవర్ మేనేజ్‌మెంటు వగైరాలు ప్రవేటు వ్యక్తులకు ఇవ్వటం జరిగింది. ఆపరేషనల్ రీక్లష్టరు క్రింద అనేక **SSA**లను బిజినెస్ ఏరియాల క్రిందకు మార్పు చేసింది. మ్యాన్‌పవర్ పంపిణీని ఖరారు చేసేముందుగా యూనియన్లతో పారదర్శకమైన చర్చలు జరపాలని **NFTE** కేంద్ర నాయకత్వం ముందు నుంచి డిమాండు చేస్తూ వస్తుంది. స్టాఫ్‌సైడ్ యూనియన్లలను పరిగణలోనికి తీసుకోకుండానే **BSNL** మేనేజ్‌మెంటు ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని, బోర్డు అనుమతిని పొంది తేది 23-11- 2021న మ్యాన్‌పవర్ డిస్ట్రిబ్యూషన్ గణాంకాలను తప్పులతడకలతో విడుదల చేయడం జరిగింది.దీనిని **NFTE** సీరియస్ తీసుకొని మేనేజ్‌మెంట్‌ను మళ్ళీ ఆ గణాంకాలను రెవ్యూ చేయాలని డిమాండ్ చేస్తుంది. సర్కిల్ యూనియన్ కూడ తేది.23-03-2022న మేనేజ్‌మెంటుతో జరిగిన సర్కిల్ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశంపై చర్చించటం జరిగింది. సి.జి.యం. మన సర్కిల్ లోని అన్ని కేడర్ల పోస్టులను రెవ్యూచేసి, కార్పోరేట్ ఆఫీసుకు పంపటానికి అంగీకరించటం జరిగింది. **BSNL** రిక్రూట్స్ అయిన ఉద్యోగుల భవిష్యత్తును వారికి కేడరు ప్రమోషన్ అవకాశాలను పరిరక్షించటంలో **NFTE** తీవ్రంగా చర్యలు తీసుకుంటుందని తెలియచేయటానికి ఎలాంటి సంకోచము లేదు. ఇప్పుడు ఇచ్చిన నార్మ్స్ అమలు చేస్తే అన్ని కేడర్లలలో మిగులు ఉద్యోగులు ఏర్పడే అవకాశం ఉంటుంది. అన్ని కేడర్లు ఐసోలేట్ అయ్యే ప్రమాదం కూడా ఉన్నది. యూనియన్ల డిమాండు చేస్తున్న **LICE** పరీక్షలు కూడా జరగవు.

**BSNL** బోర్డు అనుమతించిన మ్యాన్‌పవర్ మొత్తం 63525 ఉండగా, మ్యాన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ గణాంకాల ప్రకారంగా ఎగ్జిక్యూటివ్‌లు 24,402 నాన్-ఎగ్జిక్యూటివ్‌లు 32,551 మొత్తం 56,953. అంటే 6,572 ఉద్యోగులు సర్‌ప్లస్‌గా చూపించటం జరిగింది. దీన్ని బట్టి టాప్ మేనేజ్‌మెంట్ చాలా క్రూరంగా వ్యవహరిస్తుంది అని చెప్పవచ్చును. **BSNL** టాప్ మేనేజ్‌మెంటు ఈ విషయంలో ఉద్యోగ, కార్మిక వర్గ వ్యతిరేక చర్యలు అన్ని

కేడర్లలోని ఉద్యోగులను యూనియన్లు, అసోసియేషన్లను ఆలోచింపచేస్తుంది.ప్రస్తుతం అమలు చేస్తున్న క్లస్టర్లు విధానం, వెండార్ ద్వారా **FTTH** పనులు, ఫ్రాంచైజీస్ ద్వారా కస్టమర్స్ సర్వీసు సెంటర్లు నడపటం, సిమ్ కార్డులు అమ్మించటం మొదలగునవి చూస్తుంటే భవిషత్తులో రెగ్యులర్ ఉద్యోగులను బయటకు పంపివేసి, ప్రవేటు వ్యక్తులకు సంస్థను దారాదత్తం చేస్తూ ప్రవేటీకరణ దిశలోనికి తీసుకెళ్లటమే ప్రభుత్వం విధానంగా కనపడుతుంది.

ఈ పరిస్థితులలో వర్కింగ్ క్లాస్ కర్తవ్యం? దేశవ్యాప్తంగా మార్చి 28-29 తేదీలలో జరగనున్న సార్వత్రిక సమ్మెతో కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాల్సిన ఆవశ్యకత ఏర్పడినది. ప్రభుత్వ ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగానూ, ప్రభుత్వ సంస్థలను నాశనం చేస్తున్న కేంద్రప్రభుత్వ విధానాలను త్రిప్పి కొట్టే విధంగాను, అనాదిగా పోరాడి సాధించున్న హక్కులను నిలబెట్టుకోవటానికి ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు ఉమ్మడిగా పోరాటాలు, ఆందోళనలు చేయాల్సి ఉంది. **NFTE** సాంప్రదాయకంగా ఐక్యపోరాటాలపై విశ్వాసము కల్గి ఉంది. వర్కర్ల ప్రయోజనాలను కాపాడే ఎలాంటి పోరాటాలలోనైనను **NFTE** ముందు వరుసలో నిలబడుతుంది. మ్యాన్‌పవర్ డిస్ట్రిబ్యూషన్ లెక్కలు, కేడరు రిస్ట్రక్షరు విధానం మనకు ఉద్యోగ సంఘాలకు కనువిప్పు కావాలి. యూనియన్లు , అసోసియేషన్లు తమ మద్య ఉన్న చిన్న చిన్న విభేదాలను విస్మరించి ఐక్యంగా పోరాడి, ప్రవేటీకరణ దిశలో చేస్తున్న ప్రయత్నాలను ఉమ్మడిగా ఎదుర్కోవాల్సి ఉన్నదనేది సత్యం.

**వర్కర్స్ యూనిటీ - జిందాబాద్**

**NFTE - జిందాబాద్**

భవదీయులు

**(కర్లపూడి అంజయ్య)**
సర్కిల్ కార్యదర్శి
**NFTE- BSNL-A.P.** సర్కిల్

తేది. 01-03-2022
విజయవాడ